ఆంధ్రజ్యోతి

ANDHRAJYCTHY



కాకినాడ

జిల్లా వార్తలు

సోమవారం 31 మార్చి 2025 | 5



అన్నవరంలో ప్రత్యేక ఆకర్షణగా తూర్పు రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన పూర్ణకుంభం



పిఠాపురంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పాల్గొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కౌడా చైర్మన్ తుమ్మల బాబు, తోట సుధీర్, మర్రెడ్డి శ్రీనివాసరావు, పెండెం దొరబాబు

ఆకట్టుకున్న ఉగాది అలంకరణలు

ఉగాదిని పురస్కరించుకుని ప్రముఖ ఆలయాల్లో అలంకరణలు ఆకట్టుకున్నాయి. వాడపల్లి వెంకన్న, అయినవిల్లి సిద్ధివినాయకుడు, అప్పనపల్లి బాలబాలాజీ ఆలయాల్లో పూలమండపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉగాది, ఆదివారం సెలవు కావడంతో ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.



అన్నవరంలో ప్రత్యేక అలంకరణ మధ్య పంచాంగ శ్రవణం



అయినవిల్లి శ్రీసిద్ధివినాయక ఆలయంలో పండ్లు, పుష్పాలతో ప్రత్యేక అలంకరణ

మెగా ప్రాజెక్టులు.. పడక!



చూసే వారు లేక : ఆదుర్రులో పూర్తయిన తరువాత నిరుపయోగంగా వదిలేసిన పర్యాటక భవనం

ఎవరికి పట్టింది : ముక్కలవుతున్న చెక్క వంతెన

పర్యాటకులను మంత్రముగ్ధులను చేసే లక్ష్యంతో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పర్యాటక భవనాలు వినియోగంలోకి రాకుండానే శిథిలావస్థకు చేరుతున్నాయి. సర్వాంగ సుందరంగా నిర్మాణాలు పూర్తి చేసిన భవనా లను పర్యాటకుల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావడంలో పర్యాటకశాఖ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. నిర్మాణ సమయా ల్లోనే నిధులు కాజేస్తూ ఆ తర్వాత భవన సముదాయాలను గాలికి వదిలేస్తున్నారు.. సుమారు పదేళ్ల కిందట కేంద్ర పర్యాటక మంత్రిగా ఉన్న చిరంజీవి సుమారు రూ.27 కోట్ల వ్యయంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన పనులు ఎక్కడికక్కడ అటకె క్కాయి.. చాలా భవనాలు ప్రారంభించకుండానే శిథిలమై దీనంగా చూస్తున్నాయి.. ప్రస్తుత ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ మెగా పర్యాటక ప్రాజెక్టులపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

పర్యాటక శాఖ తీవ్ర నిర్లక్ష్యం

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

మెగా ప్రాజెక్టులు పడేకేశాయి.. ఒక్కచోట కూడా పరిస్థితి సంతృప్తికరంగా లేదు.. కాకినాడ జిల్లాలో జిల్లాలో స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది..కోనసీమ జిల్లాలో భవన నిర్మా ణాలు పూర్తయినా పర్యాటక అధికారుల నిర్లక్ష్యం కారణంగా శిథిలావస్థకు చేరుతున్నాయి. ఇక తూర్పు గోదావరి జిల్లా కడియపులంకలో చేపట్టిన ఎకో టూరిజం ప్రాజెక్టు పునాది దశను దాటలేదు. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెగా ప్రాజెక్టులు పడేకేశాయి.కాకినాడ జిల్లాలో స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ కలగానే మారింది. శంకుస్థాపన చేసి పదేళ్లు పూర్తయినా ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోక వెక్కిరిస్తోంది. 2015లో కేంద్ర ప్రభుత్వం ఇక్కడ సంస్థ ఏర్పాటుకు రూ.12 కోట్లు నిధులివ్వడానికి ముందుకు వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటివరకు భవన నిర్మాణ పనులు సా...గుతూనే ఉన్నాయి. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రవిభజన సమ యంలో కేంద్ర ప్రభుత్వం హోటల్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్ మంజూరు చేసింది. అప్పట్లో కేంద్ర పర్యాటకశాఖ మంత్రిగా ఉన్న చిరంజీవి దీన్ని జిల్లాకు కేటాయించారు. కేంద్రం నుంచి రూ.12 కోట్లు నిధులు మంజూరయ్యాయి. 2015 ఏప్రిల్‌లో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ఉప్పాడ కొత్తపల్లిలో హైస్కూలుకు చెందిన 16 ఎకరాల స్థలం కేటాయించారు.కొందరు భూమి కేటాయింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించడంతో మూడు ఎకరాలు కేటాయించేలా న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసి వివాదానికి ముగింపు పలికింది.ఇది జరిగి దాదాపు ఐదేళ్లపైనే దాటిపోయింది.అయినా ఇప్పటికీ నిర్మాణానికి నోచుకోకుండా వెక్కిరిస్తోంది. కాకినాడతో పాటే తిరుపతిలో కేంద్రం నిధులతో రాష్ట్రపర్యాటక అభివృద్ధి సంస్థ నిర్మించిన హోటల్ మేనేజ్మెంట్ విద్యాసంస్థ అద్భు తంగా రాణిస్తోంది.ఇక్కడ మాత్రం ఇంకా ఆరంభం కాకుండా అలాగే ఉంది. సార్వత్రిక ఎన్నికలకు కొన్ని నెలల ముందు రాష్ట్ర పర్యాటక అభి వృద్ధి సంస్థ కళ్లు తెరిచి దీన్ని పూర్తి చేయడానికి రూ.6.74 కోట్లతో టెండర్లు పిలిచింది.ఒక కాంట్రాక్టర్ పనులు ఆరంభించినా తర్వాత బిల్లులు ఆగిపోవడంతో భవనాల పనులు మధ్యలో వదిలేశారు. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి సీఎం చంద్రబాబు,ప్రస్తుత పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నిర్మాణాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.దీనిపై పర్యాటక శాఖ డీఈని వివరణ కోరగా భవనానికి కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందన్నారు. హాస్టల్ భవనాల పనులు త్వరలో ఆరంభిస్తామన్నారు.



ఇంతేనా : ఉప్పాడ కొత్తపల్లిలో అసంపూర్తిగా వదిలేసిన హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల భవనం

- చిరంజీవి ప్రాజెక్టులపై చిన్నచూపు
- పదేళ్ల కిందట పర్యాటక పనులు
- నాడు కేంద్ర మంత్రిగా శంకుస్థాపన
- ఉమ్మడి జిల్లాలో సాగని నిర్మాణాలు
- రూ.25 కోట్లతో ఆరంభం
- కోనసీమలో అయితే దారుణం
- కాకినాడలో అటకెక్కిన నిర్మాణం
- తూర్పున పునాది దాటని వైనం

అందంగా కట్టారు.. శిథిలస్థితికి చేర్చారు!

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

పర్యాటక శాఖ నిర్లక్ష్యం కారణంగా పలు ప్రా జెక్టులు ముందడుగు పడడంలేదు. నిధులున్నా నీరసంగా నడుస్తున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని మామిడికుదురు మండలం ఆదుర్రు బౌద్ధస్థూపం సమీపంలో నిరుపయోగంగా వదిలేసిన భవనాలు పర్యాటక శాఖ అధికారుల పనితీరుకు అద్దంపడుతున్నాయి.వైనతేయ నదీ తీరాన ఆదుర్రు బౌద్ధ స్థూపాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే సంకల్పంతో తొమ్మిదేళ్ల కిందట రూ.6 కోట్లతో పర్యాటకుల విడిది భవనాలను నిర్మించారు. మడ అడవుల చెంతన ఓ వైపు గోదావరి మరో వైపు ఆదుర్రు బౌద్ధ స్థూపాలు ఉన్న ప్రాంతంలో వీటిని పర్యాటకశాఖ నిర్మించింది. పాశర్లపూడి నుంచి ఆదుర్రు బౌద్ధ స్థూపానికి నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటుంది. పాశర్లపూడి వైపు వైనతేయ వంతెన కింద మరో భవనాన్ని నిర్మించారు.ఇక్కడి నుంచి ఆదుర్రుకు వైనతేయ నదిలో నాలుగు కిలోమీటర్ల మేర ప్రయాణించేందుకు రూ.కోటి పైబడిన వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఒక బోటు కొనుగోలు చేశారు. పాశర్లపూడి వైపు ఉన్న పర్యాటక భవనాన్ని ప్రైవేటు వ్యక్తులకు లీజుకిచ్చామని చెబుతున్నా అవి ఉపయోగంలో లేవు. ఆధునిక సౌకర్యాలతో కొనుగోలు చేసిన బోటు ఉపయోగంలో లేదు. ఆదుర్రులో గోదావరి నది చెంత నుంచి పర్యాటక భవనాలకు చేరుకునేందుకు వీలుగా అందంగా చెక్కలతో నిర్మించిన వంతెన ఇప్పుడు శిథిలస్థితికి చేరింది. ఆ భవనాల్లో తుప్పలు, చెట్లు పెరిగిపోయాయి. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన భవనాలను గాలికొదిలేయడంపట్ల పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనాలు గాలికొదిలేసిన పర్యాటక అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆరేళ్లకే.. నిండు నూరేళ్లు!

గౌతమి గోదావరి తీరాన నిర్మించిన భవనాలు శిథిలమవుతున్నాయి. కోటిపల్లి రేవు చెంతనే అప్పటి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి చిరంజీవి కోటిపల్లి రేవులో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ భవన నిర్మాణాలకు అప్పటి మంత్రి యనమల రామకృష్ణుడు 2019 జనవరి 7న ప్రారంభించారు. కోటిపల్లి రేవులో రూ.2.14 కోట్లతో నిర్మించిన రెండు ప్రత్యేక భవనాలు ప్రారంభించి ఆరేళ్లు కావొస్తున్నా వినియోగంలోకి రాలేదు. పర్యాటకంగా అభివృద్ధి చెందితే కోటిపల్లి రేవు తీరప్రాంతం ఎంతో అభివృద్ధి చెందేది. రేవు చెంతనే కోటిఫలీశ్వరస్వామి ఆలయం, దగ్గరలో ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయాలు ఉండడం, రేవులో నిత్యం వందల మంది ప్రయాణించడంతో ఎప్పుడూ ఈ ప్రాంతం కళకళలాడుతూ ఉంటుంది. కోట్లు వెచ్చించి ఖర్చు పెట్టి నిర్మించిన భవనాలు ఉపయోగించకపోవడంతో చెట్లు, తుప్పలు, పిచ్చిమొక్కలు పెరిగి నిరుప యోగంగా మారాయి.



అందంగా కట్టారు.. వదిలేశారు : కోటిపల్లి రేవులో నిరుపయోగంగా వదిలేసిన పర్యాటక భవనం

రహదారుల అభివృద్ధికి.. పుష్కలంగా నిధులు

- 15రోడ్లకు రూ.32.7కోట్లు
- రాష్ట్ర, జిల్లా రహదారులకు ప్రాధాన్యం
- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

(ఆంధ్రజ్యోతి, పిఠాపురం)

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల అభివృద్ధికి పుష్కలంగా నిధులు విడుదలవుతున్నాయి. ఇప్పటికే మూడు విడతలుగా రోడ్ల మరమ్మతులు, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన ప్రభుత్వం తాజాగా రాష్ట్ర, జిల్లా రహదారుల అభివృద్ధికిగాను రూ.32.7కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆర్‌అండ్‌బీ శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్‌దండే జీవో విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా రహదారుల అభివృద్ధికి రూ.200కోట్లు, రాష్ట్ర రహదారుల అభివృద్ధికి రూ.400కోట్లు కేటాయించారు. ఇందులో భాగంగా జిల్లాలోని 7జిల్లారహదారుల అభివృద్ధికి రూ.7.90కోట్లు, 8రాష్ట్రరహదారుల అభివృద్ధికి రూ.24.8కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆయా రహదారుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

జిల్లా రహదారులకు నిధులు ఇలా

పిఠాపురంలోని జల్లూరు-మల్లాం-విరవాడ-ఎల్ఎన్‌పురం రహదారి అభివృద్ధికి రూ.95లక్షలు, సామర్లకోట-గోకవరం రోడ్డు అభివృద్ధికి రూ. 2.10కోట్లు, రాజమహేంద్రవరం-కనుపూరు-తిరుమలపాలెం-గోకవరం రోడ్డుకురూ.1.20కోట్లు,గండేపల్లి-సింగరాయపాలెం-కనుపూరు రోడ్డుకు రూ.1.20 కోట్లు, ఏలేశ్వరం-జడ్డంగి రహదారికి రూ.85లక్షలు, ఏలేశ్వరం-చినశంకర్లపూడి-పెదశంకర్లపూడి-శాంతిఆశ్రమం-టీకేరోడ్డుకు రూ.60 లక్షలు, రాజానగరం- వెస్ట్‌గోనగూడెంరోడ్డుకు కోటి రూపాయిలు కేటాయించారు.

రాష్ట్ర రహదారులకు ఇలా..

రాష్ట్ర రహదారుల్లో అత్యంత ప్రధానమైన సామర్లకోట-పిఠాపురం-ఉప్పాడరోడ్డులో వరకూ 14కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.5.10కోట్లు కేటాయించారు. ఇప్పటికే రూ.10కోట్లతో సామర్లకోట-పిఠాపురంమధ్య కందరాడ వరకూ రహదారి విస్తరణ, అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నారు. సామర్లకోట-గోకవరం రోడ్డు 16కిలోమీటర్లకు రూ.6కోట్లు విడుదల చేయగా, పెద్దాపురం-బూరుగుపూడి రోడ్డుఅభివృద్ధికి రూ.80 లక్షలు, సామర్లకోట-ప్రత్తిపాడు రోడ్డు అభివృద్ధికి రూ.2కోట్లు కేటాయించారు. కాకినాడ, అనకాపల్లి జిల్లాల మధ్య ప్రధాన రహదారిగా ఉన్న నర్సీపట్టణం-తుని రోడు 7.74కిలోమీటర్ల మేర అభివృద్ధికి రూ.3.50కోట్లు, మరో మూడు కిలోమీటర్ల మేర అభివృద్ధికి రూ.1.60కోట్లు వెరసి రూ.5.10కోట్లు కేటాయించారు. పండూరు-యు.కొత్తపల్లి రోడ్డు 9.30 కిలోమీటర్ల మేర అభివృద్ధికి రూ.2.30కోట్లు, కేపీఎస్ఎఫ్-మాధవపట్నం-రామేశ్వరం రోడ్డుకు రూ.3.50కోట్లు విడుదల చేశారు.

అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలి



కలెక్టర్‌కు బొట్టు పెడుతున్న వేదపండితుడు.. మాట్లాడుతున్న ఎమ్మెల్యే చినరాజప్ప, పక్కనే కలెక్టర్, ఎస్పీ బిందుమాధవ్, ఎమ్మెల్యే కొండబాబు, పద్మశ్రీ, కమిషనర్ భావన

- జిల్లా సర్వతోముఖాభివృద్ధి చెందాలి
- కలెక్టర్ షాన్‌మోహన్
- కాకినాడ సూర్యకళామందిరంలో ఉగాది వేడుకలు

కలెక్టరేట్(కాకినాడ), మార్చి 30(ఆంధ్ర జ్యోతి): శ్రీవిశ్వావసు నామ నూతన సంవత్సరంలో కాకినాడ జిల్లా అన్ని రంగాల్లో పురోగమించి అందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కలెక్టర్ షాన్‌మోహన్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాకినాడ సూర్య కళామందిరంలో ఆదివారం ఉగాదివేడుకలను జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో సంప్ర దాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ బిందుమాధవ్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి కొండబాబు, పంతం నానాజీ. కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి, జేసీ రాహుల్‌మీనా, కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో జిల్లా సర్వతోముఖాభివృద్ధి చెందాలన్నారు. జిల్లాకు మేలు కలగాలని కాంక్షించారు. కూటమి ప్రభుత్వ సమర్థ సుపరిపాలనలో రాష్ట్రం సుభిక్షం కావాలన్నారు. అనంతరం ఎస్పీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు తదితరులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జయహో కడలతీర కాకినాడ కలల తేజమా- జయహో కళలవాడ సంస్కార విద్యారాజమా... అంటూ కాకినాడ జిల్లా గొప్పదనం, ఉగాది ప్రాశస్త్యాన్ని వివరిస్తూ టి.ఆనంద్, సమాచార పౌర సంబంధాలశాఖ పీఆర్వో అజయ్ బృందం ఆలపించిన ప్రత్యేక గీతం ఆహుతులను అలరించింది. సన్నాయి విద్వాంసులు సత్తిబాబు, లోవచిట్టిబాబు బృందం నాదస్వర ఆలాపన చేశారు. వేద పండితులు సూర్యశర్మ అవధాని, చంద్రశేఖర్‌శాస్త్రి, వరప్రసాద్‌శర్మ తదితర వేదగానం చేసి అతిథులు, ఆహూతులకు మహదాశీర్వదనం పలికారు. వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో వైష్ణవి ఆరభి కూచిపూడి నృత్యం, మల్లికార్జున బృందం భరత నాట్యం, అజయ్, ఆనంద్ బృందం సంగీత విభావరి ఫ్లూట్ కళాకారుడు చందు వేణుగాన రవళి సభికులను అలరించాయి. ఉగాది కవి సమ్మేళనంలో గౌరినాయుడు సంధానకర్తగా కవులు గరికపాటి సూర్యనారాయణమూర్తి, పసుమర్తి పద్మజావాణి, వేదుల శ్రీరామశర్మ కవిగానంతో సభికులను రంజింపచేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ మనీష్‌పాటిల్ దేవరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు, దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు, సమాచార పౌరసంబంధాలశాఖ డీడీ నాగార్జున, కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

తొండంగిలో విద్యుత్ వైరుతో భార్యను హతమార్చిన భర్త

ఎస్.పైడిపాలలో ఇరువర్గాల ఘర్షణ

7

నా పని మీకు కనిపించాలి



- మాటలు చెప్పడం కంటే పనులు పూర్తి కావడం ముఖ్యం
- ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ లేఖ

పిఠాపురం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): 'ఎంతో ప్రేమాభిమానాలతో నన్ను పిఠాపురం శాసనసభ్యుడిగా ఎన్నుకున్న అనంతరం వస్తున్న తొలి ఉగాది పండుగ ఇది. ఈ విశ్వావసునామ సంవత్సరం మీ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. కొత్త తెలుగు సంవత్సరం పిఠాపురం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నాంది పలుకుతుందని ఆశిస్తున్నాను' అంటూ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ లేఖ రాశారు. దీన్ని సామాజిక మాధ్యమాల్లో ఆదివారం పోస్ట్ చేశారు.

పిఠాపురం ఎమ్మెల్యేగా మీరు గెలిపిస్తే తనకు ఉపముఖ్యమంత్రి పదవితోపాటు పలు మంత్రిత్వశాఖలకు మంత్రిగా బాధ్యతలు తెచ్చి పెట్టిందని పవన్ తెలిపారు. తాను నియోజకవర్గంలో అందుబాటులో లేనప్పటికీ నిరంతరం పిఠాపురం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. మాటలు చెప్పడం కంటే పని పూర్తి చేయడం ముఖ్యమని తాను భావిస్తానని తెలిపారు. నేను కనిపించడం కంటే నా పని మీకు కనిపించాలి, దాని ద్వారా మిమ్మల్ని మెప్పించాలనే ఉద్దేశ్యంతో పదినెలల్లో నియోజకవర్గంలో ప్రధాన, దీర్ఘకాలిక సమస్యలను అధ్యయనం చేసి పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానని వివరించారు. పిఠాపురాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారటీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 30 పడకల పిఠాపురం సీహెచ్‌సీని 100 పడకల ఏరియా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేశామన్నారు. పిఠాపురం జగ్గయ్యచెరువు ప్రాంతాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు రూ.20 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదం పొందామని తెలిపారు. పిఠాపురం ఆర్వోబీకి రూ.59.70కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. సుద్దగడ్డ, ఏలేరు పరివాహక ప్రాంతాల ముంపు సమస్యకు చెక్ పెట్టేలా ఆధునీకీకరణ పనులకు అనుమతులు సాధించామన్నారు. ఉప్పాడ బీచ్‌రోడ్డు సమస్య పరిష్కారంతోపాటు బీచ్ ఆధునికీకరణకు, టూరిజం అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేసి పనులు ప్రారంభించామని చెప్పారు. భవిష్యత్తులో పిఠాపురం గురించి దేశవ్యాప్తంగా చర్చించేలా, పిఠాపురం అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచేలా చేయాలన్నదే తన ఉద్దేశ్యమని చెప్పారు. ఈ బృహత్కార్యానికి ప్రజలందరి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

పెదశంకర్లపూడిలో విదేశీ పక్షులకు తాగునీటి కష్టాలు



పెదశంకర్లపూడిలోని వెంకన్న దొర చెరువువద్ద ఎక్స్‌కవేటర్‌తో తవ్వుతున్న దృశ్యం

- వెంకన్నదొర చెరువును ఎండగట్టి పూడిక తీతలు తీసే ప్రయత్నాలు

ప్రత్తిపాడు, మార్చి30(ఆంధ్రజ్యోతి): విదేశీపక్షులకు ఆధారమైన ప్రత్తిపాడు మండలం వెంకన్నదొరచెరువు నీరు లేక ఎండగట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పూడికతీత పేరుతో ఈ చెరువులు ఆరురోజులుగా ఎక్స్‌కవేటర్లతో కాలువలు, బాటలు ఏర్పాటు చేసి చెరువులో చుక్క నీరు లేకుండా బయటకు పంపించే పనులు చేస్తున్నారు. దీంతో ఈ చెరువు నీటిని సేవించి సేద తీరుతున్న విదేశీ పక్షులకు తాగునీటి కష్టాలు ఎదురయ్యాయి. పెదశంకర్లపూడిలో వెంకన్నదొర చెరువు 90ఎకరాల విస్తీర్ణం కలిగి పెద్దచెరువుగా గుర్తింపు పొందింది. ఏడాది పొడవునా నీటితో కళకళలాడే ఈ చెరువుకు వివిధ దేశాలకు చెందిన పక్షులు వేసవి ప్రారంభంలో వచ్చి సేదతీరుతుంటాయి. ఇక్కడకొండల మాటున నెలకొన్న ఆహ్లాదకర వాతావరణం, మరోవైపు కలువ పువ్వులతో కళకళలాడే వెంకన్నదొర చెరువు అందాలకు విదేశాలకు చెందిన మధ్య ఆసియా, మంగోలియా,సైబీరియా తదితర దేశాల నుంచి 10 నుంచి 15రోజులు వేల కిలోమీటర్లు ప్రయాణించి ఇక్కడకు విదేశీ పక్షులు తరలివచ్చి సేద తీరుతాయి. చెరువులో చేపలతోపాటు వివిధ రకాల కీటకాలు తింటూ ఈ పక్షులు ఆరునెలల పాటు మకాం వేస్తాయి. ప్రస్తుతం కొందరు ఈ చెరువులో నీరు లేకుండా చేసేందుకు ఎక్స్‌కవేటర్ల సహాయంతో చెరువుల్లో కాలవలు తవ్వి వాహనాలు మట్టి తరలింపునకు బాటలు వేస్తున్నారు. పూడికతీతల పేరుతో ఈ చెరువు మట్టిని తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. విదేశీ పక్షులకు ఆవాసంగా ఉన్న ఈ వెంకన్నదొర చెరువు నీటిని ఖాళీ చేసే ప్రయత్నాలపట్ల పర్యావరణ ప్రేమికులు అభ్యంతరంవ్యక్తం చేస్తున్నారు.



అయినవిల్లి శ్రీసిద్ధివినాయకస్వామి

విఘ్నాలు తొలగించే సిద్ధి వినాయకుడు

● భక్త జనసంద్రంగా అయినవిల్లి క్షేత్రం

అయినవిల్లి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): అయినవిల్లి శ్రీవిఘ్నేశ్వరస్వామివారి క్షేత్రానికి విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభం ఉగాది సందర్భంగా భక్తులు పోటెత్తారు. తొలిపూజలు అందుకునే దైవం, విఘ్నాలు తొలగించి బుద్ధి, సిద్ధులను ప్రసాదించే విఘ్నేశ్వరున్ని నూతన సంవత్సరం సందర్భంగా దర్శించుకుంటే విఘ్నాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. ఉదయం నుంచి స్వామివారి దర్శనానికి భక్తులు క్యూ కట్టారు. క్యూలైన్లు, రహదారులు, ఆలయ మండపాలు, వీధులు భక్తులతో కిక్కిరిశాయి. పార్కింగ్‌కు స్థలం లేక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ముక్తేశ్వరం, రావులపాలెం, మొమ్మిడివరం వైపు వెళ్లే రహదారిపై టెంట్లు వేసి క్యూలైన్లు ఏర్పాటుచేశారు. ట్రాఫిక్‌ను బైపాస్ రహదారి మీదుగా మళ్లించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటలు, అన్నప్రసాద స్వీకరణకు రెండు గంటలు సమయం పట్టింది. క్యూలైన్‌లో భక్తులకు తాగునీరు ఏర్పాటు చేశారు. ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సేవలు అందించారు. పంచాంగ శ్రవణం నిర్వహించారు.

హోటల్‌లోకి దూసుకుపోయిన కారు

● ఐదుగురికి తీవ్రగాయాలు

● బాలుడి పరిస్థితి విషమం



మండపేట బైపాస్‌రోడ్డులో హోటల్‌లోకి దూసుకుపోయిన కారు

మండపేట, మార్చి30(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కోనసీమజిల్లా మండపేట బైపాస్ రోడ్డులో ఆదివారం సాయంత్రం కారు బీభత్సం సృష్టించింది. జొన్నాడ నుంచి కాకినాడకు వెళుతున్న కారు మండపేట ఏడిద నాలుగు రోడ్ల బైపాస్ జంక్షన్‌కు వచ్చేసరికి కారు అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో కపిలేశ్వరపురం మండలం వల్లూరు నుంచి దుళ్ల వెళుతున్న తండ్రి, కుమారులను కారు ఢీకొట్టి అక్కడే ఉన్న హోటల్‌లోకి దూసుకుపోయింది. ఈప్రమాదంలో హోటల్ నిర్వాహకురాలితోపాటు మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈసంఘటనకు సంబంధించి పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండపేట ఏడిద బైపాస్‌రోడ్డు వద్ద ఆదివారం నలుగురు వ్యక్తులతో జొన్నాడ నుంచి కాకినాడకు వెళుతున్న కారు అదుపు తప్పి కపిలేశ్వరపురం మండలం వల్లూరుకు చెందిన తండ్రీకొడుకులు పొడగట్లపల్లి రాంబాబు(42) కుమారుడు హేమంత్ (14)తో దుళ్లకు బయలుదేరాడు. వారు ఆదివారం సాయంత్రం బైపాస్‌రోడ్డు జంక్షన్ వద్ద రోడ్డు దాటే సమయంలో జొన్నాడ నుంచి వేగంగా దూసుకువచ్చిన కారు ఢీకొట్టిందన్నారు. ఈప్రమాదంలో రాంబాబుకు స్వల్పగాయాలు కాగా అతడి కుమారుడు హేమంత్‌కు తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ హేమంత్‌ను కాకినాడ ఆసుపత్రికి తరలించారు. కారు పక్కనే వున్న పాకలో హోటల్ నిర్వహిస్తున్న నిర్వాహకురాలు మంచు లక్ష్మీతోపాటు అక్కడవున్న పిట్టా సంతోష్, కుడిపూడి శ్రీనులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని స్థానికులు మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తరలించారు. నలుగురు మండపేటలో చికిత్స పొందుతుండగా తీవ్రంగా గాయపడ్డ బాలుడిని కాకినాడకు తరలించారు. బాలుడి పరిస్థితి విషమయంగా ఉందని పోలీసులు తెలిపారు. ఈసంఘటనపై బాధితులు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేస్తున్నామని పట్టణ ఇన్‌చార్జి ఎస్.ఐ చంటి తెలిపారు. కారు ఢీకొట్టిన ప్రమాదంలో హోటల్‌తోపాటు పలు ద్విచక్రవాహనాలు కూడా దెబ్బ తిన్నాయని పోలీసులు తెలిపారు.



పుష్పాలంకరణలో సత్యదేవుడు



అనంతలక్ష్మి అమ్మవార్లు, దేవస్థానం పంచాంగం ఆవిష్కరిస్తున్న ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్

శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో

సత్యదేవుడి ఖ్యాతి మరింత ఇనుమడిస్తుంది

● రత్నగిరిపై ఘనంగా ఉగాది వేడుకలు

● ప్రత్యేక ఆకర్షణగా అలంకరణలు

అన్నవరం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రత్నగిరిపై ఉన్న సత్యదేవుడికి శ్రీ విశ్వావసు నామసంవత్సరంలో స్వామిఖ్యాతి మరింత ఇనుమడిస్తుందని భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందుతాయని దేవస్థానం వేదపండితులు గొల్లపల్లి వెంకటరామ గణపతి పేర్కొన్నారు. ఉగాది పర్వదినం పురస్కరించుకుని అనివేటి మండపంలో ఆయ న పంచాంగ పఠనం చేశారు. ముందుగా అనివేటి మండపాన్ని సుగంధభరిత పుష్పాలు, వివిధ ఫలాలతో తీర్చిదిద్దారు. వెండి సింహాసనంపై స్వామి,అమ్మవార్లను మరోవేదికపై క్షేత్ర పాలకులు సీతారాములను ఆశీనులు గావించి గణపతిపూజ, పుణ్యాహవచనం నిర్వహించగా దేవస్థానం ముద్రించిన పంచాంగాన్ని ఈవో వీర్ల సుబ్బారావు, ఛైర్మన్ రోహిత్‌లు ఆవిష్కరించారు. మ ఖ నక్షత్రజాతకులు అయిన సత్యదేవుడి ఆదాయం 11, వ్యయం 11 కాగా ఆదాయానికి తగ్గట్టుగా భక్తులకు సౌకర్యాల కల్పన జరుగుతుందన్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండి సకల జీవకోటి సుఖసంతోషాలతో నిండిఉంటారన్నారు. ఈసందర్భంగా రాజమహేంద్రవరంనకు చెందిన ఉప్పు లూరి సత్యనారాయణ అవధాని, పశ్చిమగోదావరిజిల్లాకు చెందిన గొల్లపల్లి వెంకటనాగ శ్రీరామ అవధానులను శాలువా కప్పి నగదు పారితోషికం అందించి పండిత సత్కారాలు గావించారు. అనం తరం భక్తులకు పంచాంగాలను ఉచితంగా పంపిణీచేసి ఉగాది పచ్చడి వితరణ గావించారు. చతుర్వేదపండితులు వేదస్వస్తితో పంచాంగశ్రవణం ముగించారు. 10గం టలకు తూర్పురాజగోపురం వద్ద స్వామి,అమ్మవార్లను వెండిరథంపై భక్తుల గోవిందనామస్మరణల నడుమ ము మ్మారు ప్రదక్షణ గావించారు. దేవస్థానం తూర్పురాజగోపురం వద్ద పుష్పాలంకరణతో ఏర్పాటుచేసిన పూర్ణకుంభం నమూనా భక్తులను విశేషంగా ఆకర్షించింది. ఆదివారం రాత్రి సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లకు కొండదిగువ వెండి గజవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఈవో సుబ్బారావు, ఛైర్మన్ రోహిత్‌లు టెంకాయి కొట్టి గ్రామసేవ ప్రారంభించారు.



వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు

గోవిందనామస్మరణతో

మార్మోగిన వాడపల్లి

● ఆకట్టుకున్న పుష్పాలంకరణ ● అన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ఆత్రేయపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉగాది పర్వదిన వేడుకలలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి భక్తజనం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని వివిధ పుష్పాలతో ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆలయాన్ని అలంకరించారు. ధ్వజస్తంభం, ప్రకార మండపం, వసంత మండపంలలో ఫలపుష్పాలంకరణ నిర్వహించారు. ఫొటోషూట్ వద్ద భక్తుల సందడి నెలకొంది. అశేష భక్తజనం గోవిందనామస్మరణతో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.5,14,245 లభించినట్టు ఉప కమిషనర్, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. కోనసీమ జిల్లా ఏఎస్పీ ఏవీఎల్ ఎంవీ ప్రసాద్ కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు. స్వామివారి చిత్రపటం అందజేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి పెనుగొండ మండలం సిద్ధాంతానికి చెందిన కసుకుర్తి వెంకటరమణ- సుగుణసుందరి దంపతులు రూ.1,01,116 విరాళం సమర్పించారు. దాతలకు స్వామివారి చిత్రపటం అందించారు.

శుభాలు అందించే నూకాంబికా అమ్మవారు

ఉగాది రోజున చింతలూరు అమ్మవారి దర్శనానికి క్యూకట్టిన భక్తులు

ఆలమూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఉగాది పర్వదినం కావడంతో చింతలూరు నూకాంబికా అమ్మవారిని దర్శించుకోవడం కోసం భక్తులు క్యూకట్టారు. భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో చింతలూరు ఒక్కసారిగా కిక్కిరిసిపోయింది. గోదావరి జిల్లాలో పేరుగాంచిన జాతరగా గుర్తింపు పొందిన చింతలూరు నూకాంబికా అమ్మవారిని ఉగాది రోజున దర్శించుకుంటే శుభాలు కలుగుతాయనే నమ్మకంతో భక్తులు వస్తుంటారు. దీంతో భక్తులు రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయ కార్యనిర్వహణాధికారి ఉండవల్లి వీర్రాజుచౌదరి, ఉత్సవ ప్రత్యేకాధికారి బాలాజీ రామ్‌ప్రసాద్, ఉత్సవ సేవాకమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయవద్ద నూకాంబికా అమ్మవారికి బద్ది కడుగుట కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం చింతలూరు వెంకటాచలం ఆధ్వర్యంలో పంచాంగ శ్రావణం నిర్వహించారు. చింతలూరు నూకాంబికా అమ్మవారిని ఉగాది పర్వదిన సందర్భంగా కొత్తపేట నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు అమ్మవా రిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేనపార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, డీసీ ఎంఎస్ మాజీ ఛైర్మన్ కె.వీ.సత్యనారాయణరెడ్డితోపాటు పలువురు నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఎమ్మెల్యే బండారుకు ఆలయ మర్యాదలతో డోలు సన్నాయితో వేదపండితుల మంత్రోచ్ఛరణలతో ఆలయ ఈవో ఉండవల్లి వీర్రాజు సేవా కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.



నూకాంబిక అమ్మవారి దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బండారు.

సీఆర్సీ సేవలు అభినందనీయం





రావులపాలెం సీఆర్సీలో విడాకులు కావాలి నాటక ప్రదర్శన చేస్తున్న కళాకారులు, మేకప్ ఆర్టిస్ట్ అడవి శంకరరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు, సినీనటుడు తనికెళ్ల భరణి, జనసేన ఇన్‌చార్జ్ శ్రీనివాస్

● ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

● ఆకట్టుకున్న నాటిక ప్రదర్శనలు

రావులపాలెం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): అంతరించిపోతున్న నాటిక కళను ప్రోత్సహించేందుకు సీఆర్సీ అందిస్తున్న ప్రోత్సాహకం అభినందనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం సీఆర్సీ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో 25వ ఉగాది ఆహ్వాననాటికల పోటీ ఆదివారంరాత్రి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేనపార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, సీఆర్సీకాటన్ కళాపరిషత్ గౌరవాధ్యక్షుడు తనికెళ్ళ భరణి ప్రారంభించారు. మొదటిరోజు ఆదివారం రాత్రి అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి విడకాలు కావాలి నాటికను ప్రదర్శించారు. దర్శకత్వం గంగోత్రి సాయి, రచన వల్లూరి శివప్రసాద్ నిర్వహించారు.

అదే విధం గా రెండవ నాటికగా అమరావతి ఆర్ట్స్ గుం టూరు వారి చిగురుమేఘం ఈ నాటికకు దర్శకత్వం వేపూరి హరిబాబు, కావూరి సత్యనారాయణ వ్యవహరించారు. విడాకులు కావాలి నా టిక భార్య భర్తలు రిటైర్డ్ అయిన తరువాత మొగుడుపెళ్ళం గొడవపడి ఒకరినొకరు అర్ధం చేసుకోకుండా విడాకులు కోసం కోర్టుకు వెళ్తారు. చివరకు వయ్యస్సు పెరిగి శరీర భాగాలు సహకరించక విడాకులు వద్దని కలిసిపోతారు. భార్యభర్తలు మధ్య గొడవలు వచ్చిన సర్దుకుపోవాలే తప్ప గొడవలు పెంచుకుని కోర్టుకు వెళ్ళకూడదనే సందేశంతో ఈ నాటిక ప్రదర్శన సాగింది. ఈ చిగురుమేఘం నాటిక కళాకారుల పోషించిన పాత్ర సన్నివేశాలు ప్రేక్షకులను కంటతడి పెట్టించాయి. అలాగే హైదరాబాద్‌కు చెందిన మేకప్ ఆర్టిస్ట్ అడవి శంకరరావుకు సీఆర్సీ కాటన్ కళాపురస్కారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, పరిషత్ గౌరవ అధ్యక్షుడు తనికెళ్ళ భరణితోపాటు పలువురు అందించి సత్కరించారు. కార్యక్రమంలో కళాకారులు గుండు సుదర్శన్, గౌతంరాజు, జోగినాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎస్.పైడిపాలలో ఇరువర్గాల ఘర్షణ

● 11 మందిపై కేసు నమోదు

● 144 సెక్షన్ అమలు

రౌతులపూడి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా రౌతులపూడి మండలం ఎస్.పైడిపాల గ్రామంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య శనివారంరాత్రి 11 గంటల సమ యం లో ఘర్షణ జరిగింది. టీడీపీ కార్యకర్త పుట్టిన రోజు, టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రెండు కేక్‌లు తీసుకుని సెంటర్లో కట్ చేశారు. వైసీపీ కార్యకర్త బైక్‌పై వచ్చి వాటిని కాలితో తన్నాడు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. స్థానికుల సమాచారంతో ఎస్ఐ వెంకటేశ్వరరావు సంఘటనా స్థలికి చేరుకుని ఇరువర్గాల వారికి చెదరగొ ట్టారు. 11 మందిపై కేసు నమోదు చేశారు. ఎటువంటి గొడవలు జరుగకుండా గ్రామంలో సెక్షన్ 144 విధించారు.

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే...

రంజాన్

● ఈ మాసంలోనే ఖురాన్ అవతరణ





ఢిల్లీకి చెందిన మతగురువు మౌలానాసయ్యద్‌తాజిమ్ అబ్బాస్‌రిజ్విసాహెబ్‌ఖిబ్లా

ముమ్మిడివరం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం. ఈ మాసంలోనే పవిత్ర దైవగ్రంథం దివ్య ఖురాన్ ఆవిర్భవించింది. రంజాన్ పండుగకు మరోపేరు ఈద్ ఉల్ ఫితర్. ఈనెలలో ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్ర జకాత్, దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు సాంస్కృతిక వికాసానికి దోహదం చేస్తుంటాయి. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేహం దాగి ఉంటుంది. పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. ముస్లింలు చాంద్రమాన క్యాలెండర్‌ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయా క్యాలెండర్‌లో 9వనెల రంజాన్. దీన్ని ముస్లింలు పవిత్రమైనదిగా భావిస్తారు.

దాన ధర్మాలకు ప్రత్యేక స్థానం

ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన రోజా ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్తలా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్టు చరిత్ర చెబుతుంది. ఈ మాసంలో రోజుకు ఐదుసార్లు నమాజుతో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఈ పవిత్ర మాసంలో దాన ధర్మాలకు కూడా ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకం.

రంజాన్.. ఈదుర్ ఫితర్

ప్రతి మాసంలో శుక్రవారం రోజున ముస్లింలు నమాజు చేయడం ఆనవాయితీగా వస్తుంది. రంజాన్ మాసంలో మత పెద్దలతో నమాజు చేయించడం ప్రాశస్త్యమైనది. మసీదుకు వెళ్లలేనివారు తాము ఉన్న స్థలాన్ని శుభ్రం చేసుకుని ప్రార్థన చేసి భగవంతుడికి కృపకు పాత్రలవుతారు. ముస్లింలకు రంజాన్ ఆఖరి పది రోజులు ఇళ్లు వదిలి మసీదులో ఉంటూ మహ్మద్‌ప్రవక్త అల్లాహ్ గురించి ప్రదర్శనలతో ఆధ్యాత్మిక భవాన్ని పెంపొందించుకుంటారు. రంజాన్ పండుగను ఈదుర్ ఫితర్ అని అంటారు. నెలపొడుపు, చంద్రుని దర్శించిన తర్వాత రోజు ఉదయం పండుగను జరుపుకుంటారు.

పేదలకు దానం చేయాలి

● మొల్లా ముస్తఫా మసీదు ఇమామ్ మొహమ్మద్ రజా



అమలాపురం టౌన్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు విధిగా దానధర్మాలు చేసిన పుడే అల్లా కరుణిస్తాడు. పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని విధిగా పఠించాలి. పఠించలేని వారు వినాలి. ముస్లింలు తమ సంపాదనలో భాగంగా బంగారం, వెండి, ఇతర ఆదాయాల మీద జకాత్ తప్పనిసరిగా తీసి పేదలకు పంచాలి. కడుపు లో ఉన్న బిడ్డతో సహా ప్రతిఒక్కరూ రూ.80 ఫిత్రా కింద చెల్లించాలి. నెలవంకను చూసి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభించి మళ్లీ నెలవంకను చూసి ఉపవాస దీక్షను విరమిస్తారు. రంజాన్ సందర్భంగా మసీదులో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తాం. రాజస్థాన్, జైపూర్ నుంచి వచ్చిన మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారు.

కృష్ణకుమార్‌కు కళారత్న పురస్కారం



సీఎం చంద్రబాబు, మంత్రి కందుల దుర్గేష్ నుంచి కళారత్న పురస్కారాలు అందుకుంటున్న కృష్ణకుమార్, రాష్ట్ర ప్రత్యేక దళం కమాండెంట్ డాక్టర్ నరసింహారావు దంపతులు, కత్తిమండ ప్రతాప్

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కళారత్న (హంస) పురస్కారం అందుకుంటున్న కాకినాడకు చెందిన ప్రముఖ నాట్యాచార్యుడు కృష్ణకుమార్.

నరసింహారావు దంపతులకు..

పి.గన్నవరం: రాజమహేంద్రవరం జోన్ కమాండెంట్ డాక్టర్ కొండా నరసింహారావు, అలివేలు మంగాదేవి దంపతులకు కళారత్న (హంస) పురస్కారాన్ని సీఎం చంద్ర బాబునాయుడు అందించారు. వారికి పలువురు అధికారులు, నాయకులు అభినందనలు తెలిపారు.

డాక్టర్ ప్రతాప్‌కు..

అంతర్వేది: సీఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా సఖినేటిపల్లి మండలానికి చెందిన శ్రీశ్రీకళావేదిక సీఈవో, ప్రముఖ కవి, రచయిత, సాహితీవేత్త డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కళారత్న (హంస) పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు.

అనుమానం పెనుభూతమై.. భర్తే కాలయముడై..

● విద్యుత్ వైరుతో భార్యను హతమార్చిన భర్త

● యర్రయ్యపేటలో ఘటన



మృతురాలు పద్మ శవాన్ని పరిశీలిస్తున్న పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు, తుని సీఐ చెన్నకేశవరావు



భర్త దారకొండ

తొండంగి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఉగాది పండుగ ప్రపంచానికి ఉషస్సులు అందిస్తే ఆ ఇంట భర్తే కాలయముడై కట్టుకున్న భార్య ఉసురుతీసి పిల్లల్ని అనాథలుగా మార్చాడు. ఊరంతా అమ్మవార్ల సంబరాల్లో మునిగి తేలుతుంటే వ్యసనాలకు బానిసైన భర్త భార్య ఉసురు తీసే పనిలో ఉన్నాడు. కాకినాడ జిల్లా తొండంగి మండలం యర్రయ్యపేట శివారు కొత్తపేటలో గోసల పద్మ అనే వివాహిత హత్యకు గురైంది. పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు, తునిరూరల్ సీఐ చెన్నకేశవరావు, ఎస్ఐ జగన్మోహన్‌లు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనకు సంబంధించి పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. గోసలపద్మ (34), ధారకొండలు భార్యాభర్తలు. వీరిద్దరికీ కుమారుడు, కుమార్తె ఇరువురు సంతానం. భార్యాభర్తల మధ్య సఖ్యత లేకపోవడంతో తరచూ గొడవలు పడుతూ ఉండేవారు, వ్యసనాలకు, తాగుడుకు బానిసగా మారిన భర్త దారకొండ కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరిగేవాడు. భార్య ప్రవర్తనను అనుమానించేవాడు. తరచూ ఈ విషయమై భార్యతో గొడవపడుతూ ఉండేవాడు. ఈనేపథ్యంలో శనివారంరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న పద్మ మెడకు విద్యుత్ వైరింగ్‌కు ఉపయోగించే వైరు చుట్టి గట్టిగా బిగించడంతో ఊపిరాడక మరణించింది. వీరికి కుమార్తె లాశ్య(13), కుమారుడు సిద్దు(14) ఉన్నారు. వీరిద్దరు ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్నారు. మృతురాలికి ఏడుగురు అక్కాచెల్లెళ్లు ఉ న్నారు. విషయం తెలిసిన వెంటనే మృతురాలి బంధువులు, అక్కాచెల్లెళ్ల రోధనలతో గ్రామమంతా నిండి పోయింది. ప్రశాంతంగా ఉండే గ్రామంలో జరిగిన సంఘటన ఉలిక్కిపడేలా చేసింది. మృతురాలి సోదరి చొక్కా అశ్విని ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు దారకొండను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

త్వరలో రాష్ట్రంలో వైసీపీ ఖాళీ

● జగన్ పూర్తిగా లండన్‌కు పరిమితమై వైద్యం చేయించుకోవచ్చు ● మంత్రి వాసంశెట్టి సుభాష్

అనపర్తి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ ఖాళీ కాబోతుందని, ఇప్పటికే అనేకమంది నాయకులు టీడీపీ, బీజేపీల్లో చేరారని, 151నుంచి 11 సీట్లకు పడిపోవడంతో వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి మతి భ్రమించిందని, అందుకే వైద్యంకోసం లండన్ వెళ్లి వస్తున్నారని, ఇక లండన్‌లో ఉండి పూర్తి వైద్యం చేయించుకోవచ్చని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం తూర్పుగోదావరిజిల్లా అనపర్తిమండలం రామవరంలో ప్రభుత్వ హోమియో వైద్యశాలను అనపర్తి, మండపేట ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావులతో కలిసి మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ హోమియో ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకోవడంతో తాత్కాలికంగా సచివాలయంలో ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, రూ.20లక్షలతో త్వరలోనే ఆసుపత్రికి నూతన భవన నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం రామవరంలో టీడీపీ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి సుభాష్ మాట్లాడారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన ఎంపీటీసీలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గొలుగూరి గౌతమి, మాజీ ఎంపీటీసీ గోవిందరెడ్డి, మాజీ సర్పంచ్ గొలుగూరి భూలక్ష్మి, పలువురు పంచాయతీ వార్డు సభ్యులు సుమారు 50 మంది కార్యకర్తలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వీరికి మంత్రి సుభాష్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. వైసీపీ నాయకుడు వైరా సూరిబాబు ఎమ్మెల్యే నల్లమిల్లి సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. మంత్రి సుభాష్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి, వేగుళ్ళలను రామవరం నాయకులు సత్కరించారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంకు దేశంలోనే ప్రముఖ స్థానం

● అమలాపురంలో షోరూంను ప్రారంభించిన మంత్రి సుభాష్



అమలాపురంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ప్రారంభిస్తున్న మంత్రి సుభాష్ చిత్రంలో ఎంపీ హరీష్‌మాధుర్

అమలాపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ దేశంలోనే ప్రముఖ స్థానాన్ని దక్కించుకుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అమలాపురం పట్టణంలోని మెయిన్ రోడ్డులో కొల్లూరు గున్నయ్య భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. షోరూంలోని వివిధ విభాగాలను అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు,మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్‌లు ప్రారంభించారు. మలబార్ గోల్డ్‌లో అత్యాధునిక మోడల్స్ నేటితరం వారినే కాకుండా అన్నివర్గాల వారిని ఆకట్టుకుంటాయని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. మలబార్ గోల్డ్‌ను ఆదరించే ప్రత్యేక కస్టమర్లు ఉండడం విశేషమని ఎంపీ హరీష్, ఎమ్మెల్యే ఆనందరావులు పేర్కొన్నారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని 13 దేశాల్లో 380కు పైగా మలబార్ షోరూంలను నిర్వహిస్తున్నట్టు మేనేజ్‌మెంట్ టీమ్ సభ్యుడు సిరాజ్ పీకే తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, గంధం పల్లంరాజు, కొల్లూరి చినబాబు, మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, కమిషనర్ కేవీఆర్ఆర్ రాజు, కౌన్సిల్ జోనల్ హెడ్ పెబిన్, బ్రాంచి హెడ్ అబిన్‌తోపాటు పలువురు రాజకీయ రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

2న నూతన పరిపాలనా భవనం ప్రారంభం

కాకినాడ రూరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడలోని ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాల్లో రూ.4,00,000 నాబార్డు నిధులతో నిర్మించిన నూతన పరిపాలనా భవనాన్ని వచ్చే నెల రెండే తేదీన ప్రారంభించనున్నట్టు ప్రిన్సిపాల్ ఎన్. జనార్దనరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారన్నారు.



ఆర్ఎంసీ వైద్య బృందంతో డీఎంఈ నరసింహం

వైద్యులకు ఉగాది పురస్కారాలు

జీజీహెచ్ (కాకినాడ), మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశి, సాంస్కృతిక కార్యదర్శి డాక్టర్ వంశీప్రియ అధ్యక్షతన ఉగాది వేడుకలు నిర్వహించారు. జీజీహెచ్‌కు విశేష సేవలందించిన అనస్తీషియా విభాగాధిపతి డాక్టర్ ఎ.విష్ణువర్ధన్, ఆర్థో విభాగాధిపతి డాక్టర్ ఎంపీఆర్ విఠల్, పాథాలజీ హెచ్‌వోడీ డాక్టర్ రాజ్యలక్ష్మి, ఎస్‌పీఎం హెచ్‌వోడీ డాక్టర్ సుజాత, ఫోరెన్సిక్ హెచ్‌వోడీ డాక్టర్ ఉమామహేశ్వరరావు, సర్జరీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.శైలజ, కళాశాల ఉద్యోగి శివలకు డీఎంఈ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం ఉగాది పురస్కారాలు అందజేశారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి, పలువురు వైద్యులు, పీజీలు, హౌస్‌సర్జన్లు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మారిటైం వేదికపై అలీషా

కాకినాడ సిటీ, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): సింగపూర్‌లో ఈ నెల 24 నుంచి 28 వరకు జరిగిన ప్రతిష్ఠాత్మక మారిటైమ్ సదస్సు-2025లో కాకినాడకు చెందిన శాన్ మెరైన్ షిప్పింగ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ అలీషా పాల్గొన్నారు. షిప్ బిల్డింగ్ అభివృద్ధికి సంబంధించిన అంశాలు, మారిటైమ్ కార్యకలాపాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగ కల్పన అంశాలపై ప్రసంగించడంతో పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ప్రతినిధులను ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా అలీషా మాట్లాడుతూ పలు దేశాల మంత్రులు, అంతర్జాతీయ దిగ్గజాలు పాల్గొన్న సదస్సులో ప్రసంగించడం తనకు గర్వకారణంగా ఉందన్నారు.



పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్న శాన్ మెరైన్ షిప్పింగ్ సంస్థ ఎండీ అహ్మద్ అలీషా

నూకాలమ్మ తల్లికి ఎమ్మెల్యే కొండబాబు పూజలు



కాకినాడ సిటీ, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో గల నూకాలమ్మ తల్లి ఆలయాలను ఎమ్మెల్యే వనమాడి కొండబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆయన వెంట టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, కూటమి నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు వున్నారు.

గంగాలమ్మ తల్లికి వెండి కిరీటం బహూకరణ

సర్పవరం జంక్షన్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): వాకలపూడి గంగాలమ్మ తల్లికి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం రూ.6లక్షలు విలువైన 4.5 కిలోల వెండి కిరీటం, చెవి కమ్మలను ఆలయ కమిటీకి అందించారు. ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన కమిటీ సభ్యులు మాతా లక్ష్మణ్, గింజాల శ్రీనివాసరావులను అభినందించారు. పిల్లి రాధాకృష్ణ, కృష్ణసరిత, బుజ్జి, జగన్, వీరగని వెంకటేశ్వరరావు, తాతపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గంగాలమ్మ తల్లికి వెండికిరీటం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి దంపతులు

పాదగయలో శత చండీ యాగం ప్రారంభం

పిఠాపురం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాదగయ క్షేత్రంలో వసంత నవరాత్రి శత చండీ యాగ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. దశమ శక్తి పీఠం అధిష్ఠాన దేవత అయిన పురుహూతికా అమ్మవారి సన్నిధిలో తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. ద్విభాష్యం సుబ్రహ్మణ్య శర్మ ఘనాపాఠీ ఆధ్వర్యంలో తొలిరోజు హోమంలో ఎస్పీ బిందుమాధవ్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. అంతకు ముందు కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్లను ఎస్పీ దంపతులు దర్శించుకున్నారు. ఎస్పీ దంపతులను ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి, అమ్మవార్ల చిత్రపటం అందజేశారు.



శత చండీ యాగంలో హోమం చేస్తున్న ఎస్పీ బిందుమాధవ్ దంపతులు

'ఆధ్యాత్మిక జ్ఞానంతో జీవిత సత్యాలు'

పిఠాపురం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఆదివారం జరిగిన సభలో విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ఆయన భక్తులకు అనుగ్రహభాషణ చేశారు. ఆధ్యాత్మిక జ్ఞానంతో జీవిత సత్యాలు తెలుసుకోవచ్చన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటుచేసిన పక్షుల, మజ్జిగ చలివేంద్రాలను, ప్రకృతి సిద్ధ పండ్లు, పుష్పాల స్టాల్స్‌ను ప్రారంభించారు. మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, గీతావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు, ఆకుల రవితేజ, పింగళి ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.



కుట్టు మిషన్లు అందజేస్తున్న పీఠాధిపతి ఉమర్ ఆలీషా

'నవ సమాజం కోసం'
పుస్తక పరిచయ సభ

పెద్దాపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వా శేషుబాబ్జీ రచించిన 'నవ సమాజం కోసం' పుస్తక పరిచయ సభ యాసలపు సూర్యారావు భవనంలో నీలపాల సూరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చెలికాని స్టాలిన్ మాట్లాడుతూ దేశంలో కష్టజీవుల కోసం, కార్మికుల కోసం కమ్యూనిస్టులు నిరంతరం కృషిచేశారన్నారు. సీపీఎం నాయకులు కరణం ప్రసాదరావు, దారపురెడ్డి క్రాంతికుమార్, సిరపరపు శ్రీనివాస్, రంగల సుబ్బలక్ష్మి, డి.కృష్ణసత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, చల్లా విశ్వనాథం పాల్గొన్నారు.

కోడిపందాలు, పేకాటలపై పోలీసుల దాడులు

గొల్లప్రోలు రూరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలంలోని గ్రామాల్లో పేకాట, కోడిపందాలు ఆడుతున్న వారిపై ఎస్ఐ ఎన్.రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం దాడులు నిర్వహించారు. ఏకే మల్లవరంలో పేకాడుతున్న నలుగురిని అరెస్టు చేసి రూ.7,130 నగదు స్వాధీనం చేసుకున్నారు. గొల్లప్రోలు పట్టణ శివారులో రైల్వే ట్రాక్ అవతల కోడిపందాలు ఆడుతున్న ఇద్దరిని అరెస్టు చేసి ఒక కోడిపుంజు, రెండు కత్తులు, రూ.1,060 నగదు స్వాధీనం చేసుకున్నారు. చేబ్రోలు శివారులో కోడిపందాలు ఆడుతున్న ఇద్దరిని అరెస్టు చేసి రూ.6,940 నగదు, రెండు కత్తులు, ఒక కోడిపుంజు స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ చెప్పారు.





పిఠాపురం పాదగయలో పంచాంగ శ్రవణం (పైన), జ్యోతిప్రజ్వలనతో ఉగాది వేడుక ప్రారంభిస్తున్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ (ఎడమ)

ఘనంగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది

సర్పవరం జంక్షన్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): టీడీపీ కాకినాడ రూరల్ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ (బాబీ) ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది వేడుకలు నిర్వహించారు. లోక కల్యాణార్థం వారాహి హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కాకినాడ రూరల్, సిటీ ఎమ్మెల్యేలు పంతం నానాజీ, వనమాడి కొండబాబు పంచాంగ శ్రవణం విన్నారు. ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, డైరెక్టర్ మట్టా ప్రకాశ్ గౌడ్, టీడీపీ, జనసేన మండల శాఖల అధ్యక్షులు రాందేవు సీతయ్యదొర, కరెడ్ల గోవిందు, బండారు మురళి, గొల్లపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పితాని అప్పన్న, కాకరపల్లి చలపతిరావు, వీరు తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపురంలో జనసేన సీనియర్ నాయకులు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే పంతం నానాజీ పాల్గొన్నారు. భక్తులకు ప్రసాదం, పానకం, మజ్జిగ పంపిణీ చేశారు. సర్పవరంలో మాజీ ఎంపీపీ పుల్ల సుధాచందు ఆధ్వర్యంలో పంచాంగశ్రవణం నిర్వహించారు. వచ్చిన వారికి పంచాంగాలను పంపిణీ చేశారు. సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకరరావు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాదగయ క్షేత్రంలో పంచాంగ శ్రవణం వైభవంగా జరిగింది. రాజరాజేశ్వరీ సమేత ఉమాకుక్కుటేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించారు. ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు. కుక్కుటేశ్వర స్వామిని విశేషంగా అలంకరించారు. పిఠాపురం టీడీపీ కార్యాలయంలో జరిగిన ఉగాది పూజలు, పంచాంగ శ్రవణంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వర్మ ఎడ్లబండి ఎక్కి సందడి చేశారు.

కొత్తపల్లి (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో యువతీ, యువకులు నూతన వస్త్రాలు ధరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్ల షడ్రుచులతో తయారు చేసిన పచ్చడిని ప్రసాదంగా స్వీకరించారు.

కార్పొరేషన్ (కాకినాడ) (ఆంధ్రజ్యోతి): నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. పండితులు పంచాంగ శ్రవణం గావించారు. అనంతరం వేప పువ్వు (ఉగాది) పచ్చడి పంపిణీ చేశారు. బీజేపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ నాయకుడు, జీఎస్ఆర్ కనస్ట్రక్షన్స్ అధినేత గీసాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగులో ముద్రించిన క్యాలెండర్లను బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆవిష్కరించారు. వాటిని నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): ఈవో బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో పండితులు సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు, రాజగోపాలశర్మ, వెంకన్న, అంజిబాబు వేద మంత్రోచ్ఛారణల మధ్య కుమారరామ భీమేశ్వరస్వామికి విశేష అభిషేకాలు, బాలాత్రిపురసుందరి అమ్మవారికి కుంకుమార్చన జరిపారు. విశ్వావసు నామసంవత్సర పంచాంగ ఫలితాలను పండితులు వివరించారు. బిక్కిన పరమేశ్వరసాయి సత్యనారాయణ దంపతులు, బిక్కిన రాజశేఖర్ దంపతులు ఆశీనులయ్యారు. మహా శివరాత్రి ఉత్సవాలకు వివిధ రూపాల్లో సేవలందించిన అమలకంటి శ్రీనివాసరావు, వాసవి యూత్ కుసుమంచి శేషగిరిరావు, కటకం సృజన్‌లను ఈవో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. దేవదాయ శాఖ కమిషనరు ఆదేశాల మేరకు ఆలయ పండితులకు నూతన వస్త్రాలు, పండ్లు, రూ.10,116 నగదును ఈవో నీలకంఠం అందజేశారు. సుమారు 1,200 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ కంటే జగదీష్‌మోహన్ (బాబు), బిక్కిన పరమేశ్వర సాయిసత్యనారాయణ, పసల పద్మరాఘవరావు పాల్గొన్నారు.

ఏరువాక చేపట్టిన రైతులు

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): గ్రామ పురోహితుల సూచనల మేరకు రైతులు ఏరువాక చేపట్టి నూతన పంట సాగుకు శ్రీకారం చుట్టారు. రైతుల కుటుంబసభ్యులు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. దేవాలయాల్లో నూతన పంచాంగ శ్రవణం చేశారు. భువనేశ్వరి పీఠాధిపతి చింతా గోపిశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులోని గణపతి ఆలయం వద్ద మజ్జిగ ఉచితంగా పంపిణీ చేశారు.

ప్రజలకు మంచి జరగాలన్నదే పవన్ లక్ష్యం

జనసేన ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

పిఠాపురం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరికీ మంచి జరగాలన్నదే డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ లక్ష్యమని జనసేన నాయకులు అన్నారు. పట్టణంలోని మునిసిపల్ కల్యాణ మండపంలో ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. వేదపండితులు పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం వారితో పాటు పంచాంగకర్తలు, పురోహితులను సత్కరించారు. ఉగాది పచ్చడి, ప్రసాదాలు అందజేశారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జనసేన జిల్లా అధ్యక్షుడు, కౌడా చైర్మన్ తుమ్మల బాబు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, జనసేన పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, నియోజకవర్గానికి చెందిన జనసైనికులు పాల్గొన్నారు.



సామర్లకోట భీమేశ్వరాలయంలో విశేష సేవలందించిన దాతలకు సత్కారం



పిఠాపురం టీడీపీ కార్యాలయంలో ఉగాది వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వర్మ

చలివేంద్రం ప్రారంభం

సర్పవరం జంక్షన్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద సద్గురు సాయిరాం ట్రస్టు వ్యవస్థాపకుడు రాంబాబు (సాయిరాం)-మీనాక్షి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పవరం ఏఎస్ఐ నాగేశ్వరరావు ప్రారంభించారు. ప్రయాణికులకు చల్లని నీరు, మజ్జిగ పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు రాయుడు అనిల్, గంటా భానుకిరణ్, మౌనిక, లోహిత్, భాస్కర్, తోట రాఘవ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు వాస్తవాలను పరిశీలించి న్యాయం చేయాలి

కాకినాడ సిటీ, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో నగరంలోని పార్కులు, రోడ్ల స్థలాలను ఇళ్ల పట్టాలుగా ఇచ్చేశారని, బాధ్యులైన అప్పటి అధికారులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ ఎస్సీ సెల్ కాకినాడ నగర శాఖ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ సీకోటి అప్పలకొండ, టీడీపీ నాయకులు అంబటి చిన్న, బచ్చుల కామేశ్వరరావు, లూటుకుర్తి మోహన్ డిమాండ్ చేశారు. శాంతినగర్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ఎమ్మెల్యే హయాంలో ఇష్టారాజ్యంగా ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. స్థలాల కబ్జాపై కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు వాస్తవాలను పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో బంగారు సత్యనారాయణ, చొక్కా బాబూరావు, ఎస్.నాగేంద్రప్రసాద్, రంగారావు, రవప్రకాష్ వర్మ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ ఎస్సీ సెల్ నగర శాఖ అధ్యక్షుడు అప్పలకొండ



ఘనంగా గంటాలమ్మ తల్లి తీర్థం

కరప, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కరపలో గంటాలమ్మ తల్లి తీర్థం ఘనంగా జరిగింది. గంటాలమ్మ సాయిమందిర్ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి సామూహిక కుంకుమ పూజలు చేశారు. మధ్యాహ్నం లలితా పారాయణ, సాయంత్రం భజన, రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు.



నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు

కాకినాడ రూరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఇంద్రపాలెంలో నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలను రెండు రోజులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం తీర్థం నిర్వహించగా చుట్టుపక్కల గ్రామాల భక్తులు మొక్కుబడులు, నైవేద్యాలు చెల్లించుకుని నూకాలమ్మను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఏప్రిల్ 5న ఆలయం వద్ద మహా అన్నదానం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

పిడుగులమ్మ తల్లి జాతరకు ముహూర్తం ఖరారు

కాకినాడ సిటీ, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సంజయ్‌నగర్ ప్రాంత దేవత పిడుగులమ్మ తల్లి జాతరకు ఆదివారం ముహూర్తం ఖరారు చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వొమ్మి బాలాజీ, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు బాసి రమణారెడ్డి, నిర్వహణ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

36వ డివిజన్ వెంపటివారి వీధిలోని శ్రీసీతారామస్వామి ఆలయం వద్ద శ్రీరామ నవమి ఉత్సవాలకు ఆదివారం రాట ముహూర్తం చేశారు. టీడీపీ డివిజన్ ఇన్‌చార్జి నల్లూరి శ్రీనివాస్‌తులసి, డివిజన్ పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అశ్లీల నృత్యాల నిర్వాహకులపై కేసులు నమోదు

కొత్తపల్లి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మూలపేట పోలేరమ్మ జాతరలో అశ్లీల నృత్యాలు ప్రదర్శించిన నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని కొత్తపల్లి ఎస్ఐ జి.వెంకటేష్ చెప్పారు. అమ్మవార్ల జాతర్లలో ఎటువంటి అశ్లీల నృత్యాలు ప్రదర్శించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



పంచాంగాలతో జైగణేష్‌కు అలంకారం

పిఠాపురం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోటగుమ్మం సెంటర్లో జైగణేష్‌స్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. జైగణేష్ స్వామిని ప్రధాన అర్చకుడు మైలవరపు రామకృష్ణ పంచాంగాలతో అలంకరించారు. స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు.



పంచాంగాల ఆవిష్కరణ

సర్పవరం జంక్షన్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): భమిడి చారిటబుల్ ట్రస్టు ప్రచురించిన పంచాంగాలను శ్రీపీఠం వ్యవస్థాపకుడు పరిపూర్ణానంద సరస్వతి ఆదివారం ఆవిష్కరించారు. ట్రస్టు చైర్మన్ భమిడి శివమూర్తి, రమాదేవి, న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఫలితాలను వివరిస్తున్న పండితుడు

వర్షాలు తగ్గి...
ఆహారోత్పత్తులు తగ్గుదల పప్పుల ధరలు పైపైకి

రైతు సంఘం పంచాంగ శ్రవణం ఫలితాలు

సామర్లకోట, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): వర్షాలు తక్కువగా కురవడం వల్ల పంటలు తక్కువగా పండి ఆహారోత్పత్తులు గణనీయంగా తగ్గి ధరలు అధికమయ్యే అవకాశాలున్నాయని ప్రముఖ పండితుడు చాడ హనుమత్ శాస్త్రి వెల్లడించారు. సామర్లకోట రైతు సంఘం ఆధ్వర్యంలో పురాతన ప్రసిద్ధి పొందిన మాండవ్యనారాయణస్వామి ఆలయంలో రైతు సంఘం అధ్యక్షుడు కంటే జగదీష్‌మోహన్ (బాబు), యార్లగడ్డ బాపినీడు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. పండితులు హనుమత్ శాస్త్రి, బోనాల సురేష్ శర్మలు ఫలాలను వివరించారు. అంతకు ముందు రైతు సంఘం వార్షిక నివేదికలను కార్యదర్శి బాపినీడు రైతులకు వివరించారు. అంతకు ముందు రైతు సంఘ ప్రతినిధులు మాండవ్యనారాయణ స్వామికి, మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సామర్లకోట పట్టణానికి చెంది సుమారు 500 మంది రైతులకు అల్పాహారం, పంచాంగం ప్రతులను అందజేశారు.

పంచాయతీ ట్రాక్టరు చోరీ

శంఖవరం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కత్తిపూడిలో చెత్తను తరలించే పంచాయతీ ట్రాక్టరు చోరీకి గురైంది. ఆదివారం తెల్ల వారుజామున గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. ట్రాక్టరు తొట్టెపై కిర్లంపూడి గ్రామ పంచాయతీ అని రాసి ఉండటం గమనించిన వారు దానిని లారీ యూనియన్ సమీపంలో వదిలేసి ఇంజన్‌ను తీసుకెళ్లిపోయారు. శానిటరీ మేస్త్రీ దొరబాబు ఫిర్యాదు మేరకు అన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

వైభవంగా నూకాలమ్మ జాతర



భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

మోతుగూడెం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెంలో ఆదివారం నూకాలమ్మ జాతర సందర్భంగా ఆలయం వద్ద భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 26న ప్రారంభమైన ఈ జాతర నేటితో ముగిసింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాల నుంచి అనేకమంది భక్తులు, గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నూకాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ దేవుడు, కసింకోట మల్లయ్య, వేములవలస రమణ, చలపాక నాగరా జు, కాసింకోట నూకరాజు, డిల్లేశ్వరరావు, సనేశ్వరరావు, కృష్ణారావు, నూకరాజు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయం కిటకిట

వీఆర్‌పురం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) మండలంలోని ముత్యాలమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని గుణం కొండ గుట్టపై ఉన్న గిరిజనుల ఆరాధ్యదైవమైన ఆలయంలోను, వీఆర్‌పురం, రేఖపల్లి ప్రధాన రహదారిలో వున్న కట్ట ముత్యాలమ్మవారి దేవాలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ ని మొక్కులు తీర్చుకున్నారు..

ఘనంగా బోడ కొండమ్మ జాతర

అడ్డతీగల, మార్చి30(ఆంధ్రజ్యోతి): అడ్డతీగల మండలం భీముడుపాకలు పంచాయతీ బందంవారిపాకల గ్రామంలో ఉన్న బోడ కొండమ్మ జాతర మహోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉగాది తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ జాతర ప్రతి సంవ త్సరం ఘనంగా నిర్వహిస్తారు. దీనిలోభాగంగా ఆదివారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించా రు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాలోజి గడ్డిబాబు, దంగేటి సత్తిబాబు, మునలయ్య, సలాది శ్రీను, మోటూరి సత్య, చోడిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



భక్తుతో కిటకిటలాడిన వీఆర్‌పురంలోని ముత్యాలమ్మ ఆలయం

నేటి నుంచి గండిపోశమ్మ ఉత్సవాలు



దేవీపట్నం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొందూరు గ్రామంలో గోదావరినది ఒడ్డున వెలసిన శ్రీ గండిపోశమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 31 నుంచి ప్రారంభం కానున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఏప్రిల్ 4వతేదీ వరకు ఘనంగా జరుగుతాయన్నారు. ఈసందర్భంగా మహోత్సవాలకు దేవదాయశాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా గుర్తింపు పొందిన శ్రీగండి పోశమ్మ అమ్మవారిని దర్శనం కోసం వచ్చే వారంతా స్థానికంగా ఉన్న గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. జాతరకు భక్తులు పోటెత్తుతారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలు

● పట్టించుకోని అధికారులు

శంఖవరం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మండపం శివారు పంపానది సమీపంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయి. రాత్రివేళలో ఎక్స్‌కవేటర్లతో అక్రమార్కులు మట్టిని తరలించుకుని పోతున్నారు. కాకినాడ, పిఠాపురం వంటి ప్రాంతాలకు ఇక్కడి మట్టిని తరలించుకుని పోతున్నట్లు సమాచారం. పంపా రిజర్వాయర్ సమీపంలో అక్రమ మట్టి తవ్వకాలు జరపడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని, పర్యావరణానికి కూడా తీవ్రమైన విఘాతం కలుగుతుందని రైతులు, శంఖవరం గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. దీనిపై శంఖవరం తహసీల్దారు తాతారావుని వివరణ కోరగా గతవారం రోజుల క్రితం తవ్వకాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లా మని అప్పటికే తవ్వకాలు నిలిపివేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా త్రవ్వకాలు జరిపితే చర్యలు చేపడతామన్నారు.



మండపం శివార్లలో మట్టిని తవ్వుతున్న దృశ్యం

చెత్తే నిజం.... సంపద అబద్ధం

● జాతీయ రహదారి ఫుట్‌పాత్‌పై చెత్త

శంఖవరం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): చెత్త నుంచి సంపద తయారీ కత్తిపూడిలో ఇలా ఉంది. కత్తిపూడి హైవేకు ఆనుకుని చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం నిర్మించి నిరుపయోగంగా వదిలేశారు. కేంద్రాన్ని ఆనుకుని ఉన్న జాతీయరహదారి ఫుట్‌పాత్‌ని చెత్తతో నింపేస్తున్నారు.

గ్రామంలో రోజూ కనీసం 6 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా దానికి ఇలా హైవే వెంబడి పోగెడుతున్నారు. చెత్తనుండి సేంద్రియ ఎరువును తయారుచేసి రైతులకు విక్రయించి గ్రామానికి ఆదాయం సమకూర్చాల్సి ఉన్నా చెత్తను తీసుకొచ్చి పోగేయడం, తగలెట్టడం తప్ప మరో ప్రయత్నం ఇక్కడ జరగడం లేదు.



కత్తిపూడి జాతీయ రహదారిపై చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద వేసిన చెత్త

ఏలేశ్వరం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వరస్వామి, వీర వెంకట సత్యనారాయణస్వామి ఆలయాల్లో పురోహితులు కోడూరి మహేష్, శేఖర్, సత్యనారాయణ పూజలు నిర్వహించారు. బాలాజీచౌక్ సెంటర్లో డొక్కా సీతమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రజలకు ఉగాది పచ్చడి పంచారు. పెచ్చెటి కృష్ణ, అలమండ దుర్గా వెంకటప్రసాద్, గోపు శ్రీనివాస్, మల్లిపాక నాగేంద్ర, కటకం కిరీటి, పంపన బుజ్జి, కుర్రా గోవిందు, ఆకుల సూరిబాబు, పాబోలు దేవి, గట్టెం వెంకటరమణ, గోళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు. విశ్వహిందూపరిషత్ నేతృత్వంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల దుర్గామాత ఆలయంలో మహిళలు పారాయణ చేశారు. దిబ్బలపాలెం రామాలయం వద్ద, లింగంపర్తిలోని రాజగోపాలస్వామి దేవస్థానంలో సత్యరామగోపాల్, వేదపండితులు పంచాంగం విశేషాలను వివరించారు.



ఏలేశ్వరంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న డొక్కా సీతమ్మ సేవా సమితి సభ్యులు



కోటనందూరు మండలం జగన్నాథపురంలో పంచాంగ శ్రవణం చేస్తున్న దృశ్యం

ఉగాది వేడుకలు

గండేపల్లి (ఆంధ్రజ్యోతి): మండంలోని పలు ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు. పంచాంగ శ్రవణం విని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

ఘనంగా ఉగాది వేడుకలు

• ఆలయాలకు పోటెత్తిన భక్తులు • ప్రత్యేక పూజలు, అభిషేకాలు

రామాలయాల్లో పంచాంగ శ్రవణం

కోటనందూరు (ఆంధ్రజ్యోతి): రైతులు తెల్ల వారుజామునే పొలాల్లోకి వెళ్లి పనులు మొదలుపెట్టారు. వ్యాపారస్తులు వ్యాపారాలు ప్రారంభించారు. రామాలయాల్లో పండితులు పంచాంగ శ్రవణం జరిపి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయంలో మహిళలు పూజలు చేశారు.

రౌతులపూడి (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రౌతుల పూడిలోని పద్మనాభ కమ్యూనిటీ హాలులో టీడీపీ నేత ఇటంశెట్టి సూర్యభాస్కరరావు-నాగవేణి దంపతుల సమక్షంలో పూజారి చిట్టెం భానుబాబు పంచాంగ శ్రవణం నిర్వహించారు.

శంఖవరం (ఆంధ్రజ్యోతి): మండ లంలోని అన్ని గ్రామాల్లో ఉగాదిని వేడుకగా జరుపుకున్నారు. కత్తిపూడిలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ఆవరణలో పండితులు పంచాంగ శ్రవణం చేశారు. ఆలయ చైర్మన్ గాబు గంగ, ఉత్సవ కమిటీ చైర్మన్ కేశంగి హరినాథ్, కేశంగి నూకరాజు, మాదేపల్లి మహేష్, గాబు బాబ్జీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

లోవ దేవస్థానంలో ఉగాది

తుని రూరల్, (ఆంధ్రజ్యోతి): లోవ దేవస్థానంలో ఉగాది వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేకువజామునే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి సువర్ణశోభిత పుష్పాలతో విశేషంగా అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం గావించిన పండితులు భక్తులకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. దేవదాయ శాఖ ఆదేశాల మేరకు పండితులు ముష్టి వెంకట పురుషోత్తమ శర్మ, దూలం నాగేశ్వరరావు, కొడమంచిలి బాలసుబ్రహ్మణ్యంలను ఆలయ అధికారులు శేష వస్త్రాలతో సత్కరించి ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఉగాది పచ్చడి స్వీకరించారు.

సీతానగరంలో పల్లె పండుగ

ఆలయంలో పంచాంగ శ్రవణం

జగ్గంపేట, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు అజెండా అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆదివారం సీతానగరం గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు సంప్రదాయ వస్త్రధారణతో మంగళవాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. రూ.60 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును ఆయన ప్రారంభించారు. సుబ్రహ్మణ్యస్వామి గుడి వద్ద వేద పండితులు పంచాంగ శ్రవణం జరిపి 12 రాశుల జాతక ఫలాలను వివరించారు. కార్యక్రమంలో ఎన్వీఎస్ అప్పలరాజు,మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పోతుల మోహన్‌రావు, జీను మణిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, వేములకొండ జోగారావు, బొల్లంరెడ్డి రామకృష్ణ, మండపాక అప్పన్న దొర, పంచాయతీరాజ్ డీఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి, ఎంపీడీవో చంద్రశేఖర్, ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజీ, తాతినేని నాగేశ్వరరావు, ఈర్పిన శ్రీను, కుదప మురళి, పిండి రెడ్డమ్మ, ఆత్మకూరి వెంకటకృష్ణ, గూడపాటి సత్యనారాయణ అధిక సంఖ్యలో గ్రామస్తులు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



సీతానగరంలో పల్లె పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీడీపీ నాయకులు



లోవ దేవస్థానంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న ఆలయ పండితులు

పేకాట శిబిరంపై పోలీసుల దాడులు

తుని రూరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కొండవారిపేటలో పేకాట శిబిరంపై సీఐ గీతా రామకృష్ణ ఆధ్వర్యంలో దాడులు చేశారు. పలువురు పరారు కాగా పది మంది పట్టుబడ్డారు.



కత్తిపూడిలో పంచాంగ శ్రవణం వింటున్న గ్రామస్తులు

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది

తుని రూరల్, (ఆంధ్రజ్యోతి): తుని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకగా జరిగింది. లయోలా విద్యా సంస్థల అధినేత దండం రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తుని పురవీధుల్లో రూట్ మార్చ్ నిర్వహించారు. చదరం నరసింహారావు, రాయపు రాజు, ప్రసాద్‌కుమార్, చిలుకూరి రామ్‌కుమార్, కుందం సత్యనారాయణ, పెద్ద ఎత్తున ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు (ఆంధ్రజ్యోతి): ధర్మవరం రాజగోపాలస్వామి ఆలయంలో వేద పండితుడు కొయ్యేటి పాపారావు 12 రాశుల ఫలాలను వివరించారు. ఆయనకు విజయ దుర్గ నాట్య మండలి అధ్యక్షుడు సానా నూకరాజునాయుడు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. సిద్దా పెద్దిరాజు, ఇంధన ఏసుబాబు, జువ్వల బాబులు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న టీడీపీ యువ నాయకుడు జాస్తి వసంత్

వాలీబాల్ పోటీలు ప్రారంభం

గండేపల్లి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): గండేపల్లిలో బాబూ జగజ్జీవన్‌రామ్ మెమోరియల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు పోతుల మోహన్‌రావు, యువ నాయకుడు జాస్తి వసంత్ ఆదివారం ప్రారంభించారు. సుమారు 20 టీమ్‌లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ.25 వేలు, రెండో బహుమతి రూ.15వేలు, ట్రోఫీలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేస్తారని చెప్పారు

క్రైస్తవుల శాంతి ర్యాలీ



జగ్గంపేట, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు క్రైస్తవ పెద్దలతో పాటు ఆ మతస్తులు స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కోడిపందాలపై పోలీసులు దాడి 10 మంది అరెస్ట్

ప్రత్తిపాడు, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాలతో మండలంలోని ధర్మవరంలో మామిడి తోటల్లో కోడి పందాల శిబిరంపై ఆదివారం ఎస్ఐ ఎస్.లక్ష్మీకాంతం బృందం దాడి చేసింది. పది మందిని అరెస్టు చేసి మూడు కోడిపుంజులు, రెండు కోడి కత్తులు, రూ.2250 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ధర్మవరంలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

ప్రత్తిపాడు, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో ధర్మవరంలో 2004-05 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. సీనియర్స్ విభాగంలో జువ్వల హేమ, బావిశెట్టి సత్య, జువ్వల వీరమణి, జూనియర్స్ విభాగంలో మొగలి సురేఖ, గొంతిన బిందుమాధవి, గల్లా రమ్య ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి మాజీ సర్పంచ్, సొసైటీ మాజీ అధ్యక్షుడు పుణ్యమంతుల కామరాజు, జువ్వల చిన బాబు, ఆదర్శ విద్యాలయ అధినేతలు దాడి చిన్నారావు, దాడి వెంకటరమణ, జ్ఞానమండలి అధ్యక్షుడు దొడ్డిపట్ల సోమన్నదొర, పదో తరగతి పూర్వ విద్యార్థులు బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా పుణ్యమంతుల శ్యామల, చింతలపూడి లహరి వ్యవహరించారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

జగ్గంపేట, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజుపాలెం, రామవరం, రాజపూడి, మన్యంవారిపాలెం, జె.కొత్తూరు, బలభద్రపురంల్లో రోడ్ల పనులు శరవేగంగా సాగుతున్నాయి. కొత్తూరు-బలభద్రపురం రోడ్డు పనులను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదివారం పరిశీలించి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎన్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్‌రావు, జీను మణిబాబు, చల్లా రామమూర్తి, పంచాయతీరాజ్ డీఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి, ఎంపీడీవో చంద్రశేఖర్ వున్నారు.

'అప్లిట్ ఎ చైల్డ్' సంస్థ వార్షికోత్సవం

తుని రూరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): 'అప్లిట్ ఎ చైల్డ్' సంస్థ కుమ్మరిలోవలో గల అరుణోదయ విద్యానికేతన్‌తో కలిసి సిల్వర్ జూబ్లీ ఉత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించింది. ఆ సంస్థ సీఈవో సమ్ వనుము, అరుణోదయ స్కూల్ కరస్పాండెంట్, హెచ్‌ఎం అరుణకుమారి సంస్థ ప్రతినిధులు అధిక సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

ముగిసిన కొత్త అమావాస్య వేడుకలు

ప్రత్తిపాడు (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఒమ్మంగి, ధర్మవరం, ఉత్తరకంచి, పెద్దిపాలెం గ్రామాల్లోని నూకాలమ్మ అమ్మవార్ల ఆలయాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున నూకాలమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఒమ్మంగిలో నుదుటి రాత సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు.



మహాయజ్ఞం ప్రారంభిస్తున్న న్యూఢిల్లీ చెందిన ప్రొఫెసర్ డాక్టర్ జీవీఆర్ శాసితి

రాచపల్లిలో సురభి కామధేను మహాయజ్ఞం

ప్రత్తిపాడు, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాచపల్లి అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర ఆలయంలో నిర్వాహకుడు రామానందస్వామి ఆధ్వర్యంలో సురభి కామధేను మహాయజ్ఞాన్ని న్యూడిల్లీ చెందిన ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ జీవీఆర్ శాస్త్రి ఆదివారం ప్రారంభించారు. అరుణాచలేశ్వరునికి, బసవేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి యజ్ఞాన్ని తిలకించారు.

ఆర్టీసీ కార్మికుల నిరసన

ఏలేశ్వరం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ డిపో గేటు వద్ద ఎంప్లాయీస్ యూనియన్ నేతృత్వంలో కార్మికులు ఎర్ర రిబ్బన్లు ధరించి నిరసన కొనసాగించారు. జేఏసీ నేతృత్వంలో 37వ రోజు దీక్షా శిబిరంలో కేఎన్ రాజు, వైఏ రావు మాట్లాడుతూ డ్రైవర్ ఎన్వీ రమణపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు. దీక్షాపరులకు ఎన్ఎంయూ కార్యదర్శి కె.త్రిమూర్తులు, ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి యూబీఎం కుమార్, ఎన్వీ రావు, కార్మికులు సంఘీభావం తెలిపారు.

ఆదిత్య ఫోరెన్సిక్స్ మ్యాగజైన్ ఆవిష్కరణ

గండేపల్లి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఆదిత్య ఫోరెన్సిక్స్ సైన్స్ మ్యాగజైన్ 5వ సంచికను ఎస్పీ బిందుమాధవ్ ఆదివారం ఆవిష్కరించారు. ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్, ఫోరెన్సిక్ సైన్స్ విభాగాధిపతి బీవీఎస్ఎస్ ఉదయనాథ్ పాల్గొన్నారు.

పాదగయలో శత చండీ యాగం ప్రారంభం

పిఠాపురం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాదగయ క్షేత్రంలో వసంత నవరాత్రి శత చండీ యాగ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. దశమ శక్తి పీఠం అధిష్ఠాన దేవత అయిన పురుహూతికా అమ్మవారి సన్నిధిలో తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. ద్విభాష్యం సుబ్రహ్మణ్య శర్మ ఘనాపాఠీ ఆధ్వర్యంలో తొలిరోజు హోమంలో ఎస్పీ బిందుమాధవ్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. అంతకు ముందు కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయ స్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్లను ఎస్పీ దంపతులు దర్శించుకున్నారు. ఎస్పీ దంపతులను ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి, అమ్మవార్ల చిత్రపటం అందజేశారు.

'ఆధ్యాత్మిక జ్ఞానంతో జీవిత సత్యాలు'

పిఠాపురం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఆదివారం జరిగిన సభలో విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ఆయన భక్తులకు అనుగ్రహభాషణ చేశా రు. ఆధ్యాత్మిక జ్ఞానంతో జీవిత సత్యాలు తెలుసుకోవచ్చన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటుచేసిన పక్షుల, మజ్జిగ చలివేంద్రాలను, ప్రకృతి సిద్ధ పండ్లు, పుష్పాల స్టాల్స్‌ను ప్రారంభించారు. మహిళలకు కుట్టుమిషన్లు అందజేశా రు. పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, గీతావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు, ఆకుల రవితేజ, పింగళి ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.